# అదాని కృష్ణపట్నం పోర్టు నుంచి వంట నూనె ఎగుమతి

ముత్తుకూరు.. స్వర్ణ సాగరం

అదాని కృష్ణపట్నం పోర్టు నుంచి శనివారం వంటనూనెల ఎగుమతులను ప్రారంభించింది. లాజిస్టిక్ ఖర్చును ఆప్టిమైజ్ చేసే ప్రయత్నంలో, అదానీ కృష్ణపట్నం పోర్ట్ లిమిటెడ్ (ఎకెపిఎల్) కృష్ణపట్నం నౌకాశ్రయం ఇండోనేషియా, మలేషియా, ఉక్రెయిన్, బ్రెజిల్, రష్యా మరియు ఇతర దేశాల నుంచి వంటనూనెల దిగుమతులకు ప్రధాన కేంద్రంగా ఉంది. ఎకెపిఎల్ సిఇఒ జగదీష్ పటేల్ తెలిపిన వివరాల మేరకు ఎడబ్ల్యుఎల్ అగ్రి బిజినెస్ లిమిటెడ్ రిఫైనరీ నుండి నేరుగా పైప్లైన్ ద్వారా నౌకకు వంటనూనెను లోడ్ చేసిన ఎంటి థెరిసా అక్వేరియస్ నౌకను విజయవంతంగా నిర్వహించడం ద్వారా



ఎకెపిఎల్ ఈ మైలురాయి ఎగుమతి కార్యకలాపాలను సాధించింది. ఈ "డైరెక్ట్-టు-షిప్" పద్ధతి సాంప్రదాయ ట్రక్కు రవాణా మరియు మధ్యంతర నిల్వను దాటవేస్తుందని, టర్నరౌండ్ సమయాలు మరియు కార్యాచరణ ఖర్చులను తీవ్రంగా తగ్గిస్తుందని సిఇఒ తెలిపారు. ఈ విజయవంతమైన ఆపరేషన్ మా భాగస్వాములకు అధునాతన, తక్కువ ఖర్చుతో కూడిన పరిష్కారాలను అందించడంలో మా నిబద్ధతను హైలైట్ చేస్తుందన్నారు. దక్షిణ భారతదేశం యొక్క విస్తరిస్తున్న ద్రవ కార్గో రంగానికి వైవిధ్యభరితమైన ఎగుమతి గేట్వేగా ఆదాని కృష్ణపట్నం పోర్ట్ సుస్థిరమైన సరికొత్త స్థానాన్ని పొందిందని ఆయన ఈ సందర్భంగా పేర్కొన్నారు.

తిరుపతి

చిత్తూరు నెల్లూరు అనంతపురం

విలేకరులు కావలెను

సంప్రదించండి : 9440352036

# "బాల బాలికల" "ఉజ్వల"భవితవ్యానికి నాంది

## "మన బడి - జ్ఞాన బాట

## ర్యాలీ సందర్భంగా

## ఎంఈఓ 2జయ రామానాయుడు

తోటపల్లి గూడూరు స్వర్ణ సాగరం ఏప్రిల్ 11

బాల బాలికల ఉజ్వల భవితవ్యానికి నాంది మనబడి జ్ఞాన బాట అని ఎంఈఓ 2 జయరామనాయుడు పేర్కొన్నారు. మండలం లోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల తోటపల్లి గూడూరు క్లస్టర్ నందు శనివారం నాడు 5 సంవత్సరాలు నిండిన అంగన్వాడి విద్యార్థులు ప్రాథమిక పాఠశాలల్లోనూ 5 వ తరగతి పూర్తయిన అదే విధంగా ప్రాథమికోన్నత పాఠశాలల్లో 8వ తరగతి వరకు పూర్తయిన విద్యార్థులను ఉన్నత పాఠశాలలోనూ నమోదు కార్యక్రమంలో భాగంగా "మనబడి - జ్ఞాన బాట" ర్యాలీ నిర్వహించడం జరిగింది. పై కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న మండల విద్యాశాఖ అధికారి-2 డి.జయరామ నాయుడు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా 2026-27 విద్యా సంవత్సరానికి ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులను నమోదు చేయడంలో భాగంగా



"మనబడి - జ్ఞానబాట" కార్యక్రమాన్ని చేపట్టడం జరిగిందని, ఇందులో భాగంగా ఆయా ప్రాంతాలలోని ఉపాధ్యాయులు బడి ఈడు, బడి బయట పిల్లలను గుర్తించి ఆయా పాఠశాలల్లో నమోదు చేసుకోవాలని రాష్ట్ర ప్రభుత్వం ప్రభుత్వ పాఠశాలల విద్యార్థుల విద్యాభివృద్ధికి ఎంతగానో కృషి చేస్తూ పేద విద్యార్థుల అభ్యున్నతికి అనేక సౌకర్యాలను ఏర్పాటు చేయడం జరిగిందని వాటిని విద్యార్థులు సద్వినియోగ పరుచుకునే విధంగా మండలంలోని ఉపాధ్యాయులు తల్లిదండ్రులకు అవగాహన కల్పించి 2026 -27 విద్యా సంవత్సం



లో ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల నమోదుకు కృషి చేయాలని తెలియజేశారు. " ప్రభుత్వ బడులలో చదువులు - మీ పిల్లల జీవితానికి వెలుగులు" అంటూ ఉపాధ్యాయులు, విద్యార్థులు ర్యాలీ నిర్వహించారు. పై కార్యక్రమంలో ఉపాధ్యాయులు యు. శ్రీనివాసరావు, ఎం.మురళి, ఎ.గజేంద్ర, బి. రామచంద్రయ్య, సిహెచ్. మస్తానయ్య, ఫిజికల్ డైరెక్టర్ ఎస్. సుమతి పాఠశాల విద్యార్థులు పాల్గొన్నారు.

# "సంఘసంస్కర్త" "జ్యోతిరావు పూలే" జయంతి సందర్భంగా

## సర్వేపల్లి నియోజకవర్గ జనసేన పార్టీ సమన్వయ నేత సురేష్ నాయుడు

## విద్యార్థులకు కిట్లు పంపిణీ

వెంకటాచలం స్వర్ణ సాగరం ఏప్రిల్ 11

ప్రముఖ సంఘసంస్కర్త జ్యోతిరావు పూలే అని సర్వేపల్లి నియోజకవర్గ జనసేన పార్టీ సమన్వయ నేత బొబ్బేపల్లి సురేష్ నాయుడు పేర్కొన్నారుశుక్రవారంమహాత్మ జ్యోతిరావు పూలే జయంతి పురస్కరించుకొని జనసేన పార్టీ సమన్వయకర్త బొబ్బేపల్లి సురేష్ నాయుడు ఆధ్వర్యంలో కూటమిలో భాగంగా సర్వేపల్లి గ్రామపంచాయతీ పరిధిలోని అంగన్వాడి స్కూల్ నందు పిల్లలకి కిట్లు పంపిణీ చేశారు ఈ సందర్భంగా మాట్లాడుతూనేటి యువత మహాత్మ జ్యోతిరావు పూలేని వారి సతీమణి సావిత్రిబాయి పూలే గారిని ఆదర్శంగా తీసుకొని వారి అడుగుజాడల్లో నడవాలని మనస్ఫూర్తిగా కోరారు మరాఠా లో 1827 ఏప్రిల్ 11 వ తారీఖున జన్మించిన భరతమాత ముద్దుబిడ్డ గొప్ప సంఘసంస్కర్త పేద బడుగు బలహీన వర్గాలకి అండగా



మహిళలకి సముచిత స్థానం కల్పించాలని అటువంటి ఆకాంక్షతో వారి సతీమణి అయిన సావిత్రిబాయి పూలేని చదివించి మొట్టమొదట మహిళ ఉపాధ్యాయురాలిగా వెన్నంటే ఉండి నడిపిచ్చి అప్పట్లోనే ఆడపిల్లలు చదువుకోవాలని ఒక విద్యాలయాన్ని స్థాపించి మహిళలలో చైతన్యం తీసుకువచ్చే విధంగా ఆయన చేసినటువంటి అనేక పోరాటాలు నేడు నేటి యువతకి తెలియజేయవలసిన బాధ్యత



మనందరి మీద ఉందన్నారు అటువంటి మహనీయుని బాటలో ప్రతి ఒక్కరు నడవాలని జ్యోతిరావు పూలే ఆశయ సాధన కూటమి ప్రభుత్వంతోనేసాధ్యమవుతుందన్నారు... ఈ కార్యక్రమంలో స్థానికులు జనసేన పార్టీ నాయకులు పినిశెట్టి మల్లికార్జున్ పొట్లూరు సుబ్రహ్మణ్యం మండల ప్రధాన కార్యదర్శి సందూరి శ్రీహరి తెలుగుదేశం పార్టీ నాయకులు సమాధి గోవిందు ఎల్లసిరి జగదీష్, సమాధి వంశీ తదితరులు పాల్గొన్నారు...

# ఘనంగా వైఎస్సార్సీపీ నేత మెట్టా విష్ణువర్ధన్ రెడ్డి పుట్టినరోజు వేడుకలు

## తాళ్లపూడిలో మజ్జిగ చలివేంద్రం ప్రారంభం

ముత్తుకూరు.. స్వర్ణ సాగరం







వైఎస్సార్సీపీ మండల అధ్యక్షుడు మెట్టా విష్ణువర్ధన్ రెడ్డి పుట్టినరోజు సందర్భంగా తాళ్ళపూడి గ్రామంలో ఎంవీవీఆర్ యువసేన ఆధ్వర్యంలో శనివారం ఘనంగా వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా వైఎస్సార్సీపీ కుటుంబ సభ్యులతో కలిసి కేక్ కట్ చేసి ఆనందాన్ని పంచుకున్నారు. వేడుకలలో భాగంగా గ్రామంలో మజ్జిగ చలివేంద్రం ఏర్పాటు చేసి రహదారిపై ప్రయాణించే 1000 మంది పైగా వాహనదారులకు మజ్జిగ అందజేశారు. అలాగే సాయంత్రం గిరిజన కాలనీలో గిరిజనుల కు అన్నదానం నిర్వహించి సేవా కార్యక్రమాలు చేపట్టారు. ఈ కార్యక్రమంలో ఎం వి వి ఆర్ యూత్ నాసిన శ్రీధర్, శ్రీనాథ్, పంబ సాయికుమార్తో పాటు వైఎస్సార్సీపీ మండల కార్యకర్తలు, అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# "విద్యతో' "సామాజిక చైతన్యం"

## పూలే జయంతి సందర్భంగా ఆయన

## సూక్తులు గుర్తుచేసిన

## మాజీ మంత్రి కాకాణి

నెల్లూరు స్వర్ణ సాగరంఏప్రిల్ 11





విద్యతోసామాజిక చైతన్యం నెరవేరుతుందన్న మహాత్మాజ్యోతిరావుపూలే సూక్తులను ఆ మహనీయుని జయంతి సందర్భంజగా మాజీ మంత్రి వైఎస్ఆర్సిపి ఉమ్మడి జిల్లా అధ్యక్షులు కాకాణ గోవర్ధన రెడ్డి పూలే జయంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ"విద్య లేకపోతే" మతిపోతుంది. మతి లేకపోతే నీతిపోతుంది నీతి లేకపోతే అభివృద్ధి ఆగిపోతుం ది. అన్నఆయన సూక్తులు అక్షరాల సత్య మన్నారు. భారతదేశ సామాజిక ముఖ చిత్రాన్ని మార్చిన ఆ మహనీయుని బాటలో ముందుకు పోవడమే నిజమైన నివాళి అని అన్నారు.నేటి విద్యా విధానంలో మార్పులు మహిళా సాధికారితఆయన సూచించిన ఆచరించిన మార్గాలన్నారు.డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ మహాత్మా పూలేను తన గురువు గాభావించడం విశేషమన్నారుఈ కార్యక్రమంలో వైఎస్ఆర్సిపి నేతలు కార్యకర్తలున్నారు

# వేట నిషేధమునకు వేళాయె

## 61 రోజులు పాటు వేట నిషేధిస్తూ రాష్ట్ర ప్రభుత్వం ఉత్తర్వులు

ముత్తుకూరు.. స్వర్ణ సాగరం



సముద్రంలో చేపల సంతానోత్పత్తి కాలం దృష్ట్యా జిల్లాలో చేపల వేటపై ప్రభుత్వం నిషేధం విధించినట్లు ఎడీ చాంద్ బాషా తెలిపారు. ఏప్రిల్ 15వ తేదీ నుంచి జూన్ 15వ తేదీ వరకు 61 రోజుల పాటు ఈ నిషేధం అమల్లో ఉంటుందని పేర్కొన్నారు. ఈ కాలంలో మోటార్ బోట్లు, యాంత్రిక పడవల ద్వారా చేపల వేట పూర్తిగా నిషేధించబడుతుందని, ఉల్లంఘించిన వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. సముద్రంలో చేపల వేట నిలిపివేయడం వల్ల చేపల వృద్ధి, సంరక్షణకు తోడ్పడుతుందని వివరించారు. వేట నిషేధం సమయంలో మత్స్యకారులు సహకరించాలని, ప్రభుత్వం అందించే సాయాన్ని వినియోగించుకోవాలని సూచించారు. 1995 సెక్షన్-4 ప్రకారం నిబంధనలు ఉల్లంఘించిన వారిపై చట్టపరమైన చర్యలు తప్పవని స్పష్టం చేశారు.

# "సత్యశోధక్""సామాజిక ఉద్యమకర్త"

## "జ్యోతిరావు పూలే" జయంతి సందర్భంగా

## సమరసత వేదిక నేత కోదూరు సత్యం

నెల్లూరు స్వర్ణ సాగరం ఏప్రిల్ 11





మహాత్మా జ్యోతిరావు పూలే సత్య సాధక్ తో పాటు సామాజిక సంస్కర్త బడుగు బలహీన వర్గాల ఆరాధకులు అని నెల్లూరు జిల్లాసామాజిక సమరసతా వేదిక నేత కోదూరు సత్యం పేర్కొన్నారు. శుక్రవారం బాలాజీ నగర్ కూడలిలో ఆ సంస్థ ఆధ్వర్యంలో మహాత్మ జ్యోతిరావు పూలే 200 జయంతి పురస్కరించుకొని పూలమాల అలంకరణ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా కోదూరు సత్యం తన సందేశంలో పూలే సామాజిక ఉద్యమ కర్తగా సత్యశోధకుగా సమాజం లో పలు మార్పుల కోసం అనేక ఉద్యమాలు చేసి ప్రధానంగా స్త్రీ విద్య కోసం నిరంతరం కృషి చేయడం జరిగిందన్నారు. ఆ మహనీయుని జయంతి జరుపుకోవడం సంతోషమని జోహార్లు అర్పించి ఆశయాలను కొనసాగిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో వేదిక నేతలు మోవిడి శ్రీనివాసులు కే పోలయ్య జయప్రకాష్ . శీనమ్మనిరోషా దాసరి రాజేంద్ర మల్లికార్జున డాక్టర్ సతీష్ ఎంఈఓ మురళి లక్ష్మీనారాయణ గోళ్ళ కేశవులు విశ్రాంత ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు

# పూలే ఆశయాలను కొనసాగిద్దాం

## : ఎస్ఐ శివ రాకేష్

## బీసీల ఐక్యవేదిక సమావేశం ఆధ్వర్యంలో మజ్జిగ పంపిణీలో శివ రాకేష్ పిలుపు

మనుబోలు, స్వర్ణ సాగరం :



భారతదేశ సామాజిక విప్లవ పితామహుడు, మహాత్మ జ్యోతిరావు పూలే 200వ జయంతి వేడుకలను బీసీల ఐక్యవేదిక సమావేశం ఆధ్వర్యంలో అత్యంత ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా స్థానిక వైయస్సార్ జాతీయ రహదారి కోడలి వద్ద బాటసారులకు ప్రజలకు ఏర్పాటు చేసిన మజ్జిగ పంపిణీ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా శివ రాకేష్ హాజరయ్యారు.?కార్యక్రమం ప్రారంభంలో శివ రాకేష్ పూలే చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ, సమాజంలో అణగారిన వర్గాల కోసం, మహిళా విద్య కోసం పూలే చేసిన కృషి చిరస్మరణీయమని కొనియాడారు. ఆయన చూపిన బాటలో నడవడమే మనం ఆయనకు ఇచ్చే నిజమైన నివాళి అని పేర్కొన్నారు.? పూలేకు కేంద్ర ప్రభుత్వం భారతరత్న బిరుదు ఇచ్చి సత్కరించాలని కోరారు.ఎండల తీవ్రత దృష్ట్యా, ప్రజల దాహార్తిని తీర్చడానికి మజ్జిగ పంపిణీ వంటి సేవా కార్యక్రమాలను చేపట్టడం అభినందనీయమని ఆయన అన్నారు. స్వయంగా ఆయన బాటసారులకు మజ్జిగ పంపిణీ చేస్తూ, వేసవిలో ప్రజలు ఆరోగ్యం పట్ల జాగ్రత్తలు వహించాలని సూచించారు.ఈ కార్యక్రమంలో బీసీ కులాల ఐక్యత సభ్యులు,స్థానిక నాయకులు, యువకులు పెద్ద సంఖ్యలో ప్రజలు పాల్గొని ఈ సేవా కార్యక్రమాన్ని అభినందించారు.

RNI No: APTEL/2020/15905
స్వర్ణసాగరం
జాతీయ తెలుగు దినపత్రిక



# గణనాధుని సేవలో కేంద్ర పంచాయతీరాజ్ మంత్రిత్వ శాఖ సభ్యులు సంతోష్ కుమార్ సిన్హా

స్వామి వారి చిత్రపటం అందజేస్తున్న ఆలయ ఈవో పెంచల కిషోర్

కాణిపాకం, స్వర్ణ సాగరం ఏప్రిల్ 11



కాణిపాక స్వామివారిని దర్శించుకున్న కేంద్ర పంచాయతీరాజ్ మంత్రిత్వ శాఖ సభ్యులు. కాణిపాకం శ్రీవరసిద్ధి వినాయక స్వామివారి ని దర్శించుకున్న కేంద్ర పంచాయతీ రాజ్ మంత్రిత్వ శాఖ సభ్యులు సంతోష్ కుమార్ సిన్హా, డిప్యూటీ డైరెక్టర్ మరియు అరుణ్ కుమార్ భంజ , ప్రొఫెసర్ నేషనల్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ రూరల్ డెవలప్మెంట్ శ్రీ స్వామి వారిని దర్శించుకున్నారు, వీరికి ఆలయ అధికారులు స్వాగతం పలికి దర్శన ఏర్పాట్లు చేసి అనంతరం ఆశీర్వాద మండపంలో వేద పండితులు చే ఆశీర్వాదం అందజేసింది స్వామివారి తీర్థప్రసాదాలు చిత్రపటాన్ని అందజేసిన దేవస్థానం ఈ.వో పెంచల కిషోర్ , ఈ కార్యక్రమంలో చిత్తూరు జడ్పీ సీఈవో రవికుమార్, చిత్తూరు డిపిఓ సుధాకర్ రావు, ఆలయ ఏఈఓ రవీంద్రబాబు, ప్రోటోకాల్ ఏఈఓ ధనపాల్, సూపరింటెంట్లు కోదండపాణి, వాసు, ఐరాల ఎంపీడీవో చంద్రశేఖర్ రెడ్డి, కాణిపాకం పంచాయతీ అధికారులు ప్రమీల, సిబ్బంది తదితరులు కార్యక్రమంలో పాల్గొన్నారు.

# మెరిసిన చిన్నారి ఖ్యాతి జాన్విహా

:అరుదైన ప్రతిభకు దక్కిన ప్రథమ బహుమతి





కోట స్వర్ణసాగరం ఏప్రిల్ 11

కోట మండలం విద్యానగర్‌లోని శ్రీనివాస ఇంగ్లీష్ మీడియం ఉన్నత పాఠశాల ప్రాంగణంలో గ్రాడ్యువేషన్ డే వేడుకలతో సందడిగా మారింది.విద్యార్థుల కేరింతలు,సాంస్కృతిక ప్రదర్శనల మధ్య అత్యంత వైభవంగా జరిగిన ఈ వేడుకల్లో అందరి దృష్టిని ఆకర్షించి ప్రత్యేకంగా నిలిచింది.ఎల్‌కేజీ చదువుతున్న చిరుత ప్రాయపు చిన్నారి పాముల ఖ్యాతి జాన్విహా కేవలం ఆటపాటల్లోనే కాకుండా చదువులో,తెలివితేటల్లో తన వయసును మించిన పరిణతిని కనబరుస్తూ ఈ చిన్నారి ప్రథమ బహుమతిని కైవసం చేసుకుంది. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన ప్రముఖులు డాక్టర్ ఎస్.కె.జిలాని భాష మరియు పాఠశాల కరస్పాండెంట్ సురేందర్ రెడ్డి చేతుల మీదుగా ఖ్యాతి జాన్విహా ఈ విశిష్ట పురస్కారాన్ని అందుకోవడం విశేషం.?వేదికపై అతిథుల నుంచి బహుమతి అందుకుంటున్న సమయంలో ఆ చిన్నారి ముఖంలో కనిపించిన ఉత్సాహం,ఆత్మవిశ్వాసం సభికులను ఎంతగానో ఆకట్టుకున్నాయి.ఈ సందర్భంగా అతిథులు మాట్లాడుతూ,ఇంత చిన్న వయసులోనే చదువు పట్ల ఇంతటి ఆసక్తి,అద్భుతమైన తెలివితేటలు కలిగి ఉండటం అభినందనీయమని కొనియాడారు.కేవలం విద్యా విషయాల్లోనే కాకుండా ప్రతి పనిలోనూ ఎంతో చురుగ్గా ఉంటూ అందరినీ మురిపిస్తున్న ఈ చిన్నారికి భగవంతుని ఆశీస్సులు ఎల్లప్పుడూ ఉండాలని,భవిష్యత్తులో మరిన్ని ఉన్నత శిఖరాలను అధిరోహించి తల్లిదండ్రులకు,పాఠశాలకు మంచి పేరు తీసుకురావాలని పెద్దలు మనసారా ఆశీర్వదించారు.అటు ఉపాధ్యాయులు,ఇటు తల్లిదండ్రులు చిన్నారి జాన్విహా సాధించిన ఈ విజయానికి హర్షం వ్యక్తం చేస్తున్నారు.

# బడుగు,బలహీన వర్గాల ఆశాజ్యోతి జ్యోతిరావు పూలే.

పూలమాలలు వేసి నివాళులర్పించిన ఏఎంసి చైర్మన్ ఉయ్యాల ప్రవీణ్ మరియు జనసైనికులు.

స్వర్ణ సాగరం (నాయుడుపేట) ఏప్రిల్11.



బడుగు,బలహీన వర్గాల ఆశాజ్యోతి మహాత్మ జ్యోతిరావు పూలే అని,సామాజిక సమానత్వ స్ఫూర్తికి ప్రతీక మహాత్మ జ్యోతిరావు పూలే అని సూళ్లూరుపేట నియోజకవర్గం జనసేన పార్టీ ఇంచార్జ్, నాయుడుపేట ఏఎంసీ చైర్మన్ ఉయ్యాల ప్రవీణ్ అన్నారు. శనివారం తిరుపతి జిల్లా నాయుడుపేట పట్టణంలోని ఆర్టీసీ బస్టాండ్ వద్ద ఉన్న మహాత్మా జ్యోతిరావు పూలే 199వ జయంతి సందర్భంగా వారికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.ఈ సందర్భంగా ఏఎంసీ చైర్మన్ ఉయ్యాల ప్రవీణ మాట్లాడుతూ జ్యోతిరావు పూలే సామాజిక అసమానుతుల కుల వివక్ష మూఢనమ్మకాల వంటి అన్యాయాలపై నిరంతరం పోరాడిన గొప్ప యోధుడని ఉన్నారు.పేదల అన్నగారిన వర్గాల అభ్యున్నతికి కోసం ఆయన చేసిన కృషి ఎలాలేనిదని బాల్యవివాహాలను వ్యతిరేకించడంతోపాటు మహిళలకు సమాజంలో గౌరవం స్వేచ్ఛ,సమానాలు ఉండాలని ఆయన కృషి చేశారన్నారు. మహాత్మ జ్యోతిరావు పూలే మహోన్నత వ్యక్తుల ఆశయాలకు ఆలోచనలను స్ఫూర్తిగా తీసుకొని విద్యార్థులు క్రమశిక్షణతో కూడిన రీతితో ఉన్నత స్థాయికి చేరాలని తెలిపారు..ఏప్రిల్ 11వ తేదీన మహాత్మ జ్యోతిరావు పూలే జన్మదినం వేడుకలను దేశ వ్యాప్తంగా ఘనంగా జరుపుకోవడం జరుగుతుందని అన్నారు.ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ సీనియర్ నాయకులు అట్లా కృష్ణారావు, పోలేరమ్మ ఆలయ కమిటీ మెంబర్ జనసేన పార్టీ నాయకులు, బాలు శెట్టి,కుంపటి శ్రీను,జనసేన వీర మహిళలు తదితరులు పాల్గొన్నారు.

# అన్నా క్యాంటీన్ ని అకస్మతిగా తనిఖీ చేసిన ఎమ్మెల్యే విజయ శ్రీ.

స్వర్ణ సాగరం (నాయుడుపేట) ఏప్రిల్ 11.

పేద ప్రజలకు ఐదు రూపాయలకే నాణ్యమైన భోజనం అందించడమే ఈ యొక్క కూటమీ ప్రభుత్వం చంద్రబాబు లక్ష్యం అని సులూరుపేట ఎమ్మెల్యే డాక్టర్ నెలవల విజయశ్రీ అన్నారు. శనివారం నాయుడుపేట పట్టణంలోని అన్నా క్యాంటీన్ ను ఎమ్మెల్యే విజయ శ్రీ అకస్మిక తనిఖీ చేపట్టారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే విజయ శ్రీ మాట్లాడుతూ అన్న క్యాంటీన్ నందు ఐదు రూపాయలకే భోజనం చేస్తున్న ప్రతి ఒక్కరిని ఎలా ఉంది అని అడిగి తెలుసుకున్నారు. అంతేకాకుండా సూపర్వైజర్ కి భోజనం విషయాలపై కొన్ని సలహాలు సూచనలు ఇవ్వడం జరిగింది. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అన్న క్యాంటీన్ ప్రారంభించిన ప్రతి ప్రాంతాల్లో ప్రయాణికులకు, కూలీలకు,శ్రామికులకు, విద్యార్థులకు, 5 రూపాయలకే నాణ్యమైన భోజనం అందించి వారి ఆకలి తీర్చే విధంగా రూపొందించబడిందని అన్నారు. పేదలకు నాణ్యమైన భోజనం అందించడం సీఎం చంద్రబాబు నాయుడు లక్ష్యం అని, కూటమి ప్రభుత్వం తరపన ప్రతిరోజు అన్న క్యాంటీన్ ను పరిశీలించేందుకు నలుగురు వ్యక్తులను కమిటీ వేయడం జరుగుతుందన్నారు. ప్రతిరోజు పేదలకు నాణ్యమైన భోజనం అందిస్తున్నార లేదా



తెలుసుకోవడానికి అవకాశం ఉంటుందన్నారు.గత వైసిపి ప్రభుత్వం అన్నా క్యాంటీన్ మూసి వేయడంతో పేద ప్రజలు చాలా ఇబ్బందులకు గురయ్యారని అన్నారు.ఇప్పుడు కూటమీ ప్రభుత్వం రాగానే ప్రతి చోట ప్రారంభించడం జరిగిందని అన్నా క్యాంటీన్ కి సంబంధించిన పేదలకు నాణ్యమైన భోజనం అందించకపోతే కాంట్రాక్టర్లను మార్చే విధంగా చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. ఈ



కార్యక్రమంలో ఏఎంసీ చైర్మన్ ఉయ్యాల ప్రవీణ్,పసల గంగా ప్రసాద్,దార్ల రాజేంద్ర,అవధానం సుధీర్,పరసా రాజా,ఎస్.జే జువెలరీ పొట్లపూడి రాజేష్,నిత్య కృష్ణారెడ్డి,సులేమాన్,జనసేన నాయకులు అట్ల కృష్ణారావు,బాలు శెట్టి,వీర మహిళల తదితరులు పాల్గొన్నారు

# ఘనంగా మహాత్మ జ్యోతిరావు పూలే 199వ జయంతి వేడుకలు.

పూలమాలలు వేసి నివాళు లర్పించిన ఎమ్మెల్యే విజయ శ్రీ.

స్వర్ణ సాగరం (నాయుడుపేట) ఏప్రిల్ 11.

బడుగు బలహీన వర్గాల అభ్యున్నతికి తన జీవితాన్ని అంకితం చేసిన మహోన్నతుడు, సామాజిక సమానత్వానికి మార్గదర్శి విద్యతో అణగారిన వర్గాలకు వెలుగునిచ్చిన మహనీయుడు జ్యోతిరావు పూలే అని సూళ్లూరుపేట ఎమ్మెల్యే డాక్టర్ నెలవల విజయ శ్రీ అన్నారు.శనివారం నాయుడుపేట పట్టణంలోని ఆర్టీసీ బస్టాండ్ వద్ద ఉన్న జ్యోతిరావు పూలే దంపతులకు ఎమ్మెల్యే చేతుల మీదుగా పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే విజయ శ్రీ మాట్లాడుతూ జ్యోతిరావు మహాత్మ పూలే అ



నగారిన వర్గాల అభ్యున్నత కోసం సమాన హక్కుల సాధన కోసం తన జీవితాన్ని అంకితం చేసిన మహోన్నత వ్యక్తి అని పేర్కొన్నారు. సమాజంలో కుల వివక్షను నిర్మూలించి సమానత్వాన్ని నెలకొల్పడంతో ఆయన చేసిన సేవలను గుర్తు చేసుకున్నారు.సావిత్రిబాయి పూలే గారితో కలిసి 1848లో పూణెలో బాలికల కోసం దేశంలోనే తొలి పాఠశాలను స్థాపించి మహిళా సాధికారతకు బాటలు వేశారని ఎమ్మెల్యే విజయశ్రీ కొనియాడారు. అంతేకాకుండా ఈ కూటమి ప్రభుత్వం చంద్రబాబు నాయుడు బీసీల అభ్యున్నత కోసం తెలుగు దేశం పార్టీ ఎన్నో పథకాలను అమలు చేస్తుందని ఎమ్మెల్యే విజయ శ్రీ అన్నారు.ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ,నాయుడుపేట ఏఎంసీ చైర్మన్ ఉయ్యాల ప్రవీణ్,మాజీ జెడ్పిటిసి శ్రీరాంప్రసాద్,టిడిపి సీనియర్ నాయకులు పసల గంగా ప్రసాద్, దార్ల రాజేంద్ర,గొట్టిప్రోలు పరసా రాజా,గూడూరు సుధీర్ రెడ్డి,అవధానం సుధీర్,బీసీ సంఘం నాయకులు జువ్వలపాటి మస్తాన్,ఆమవరపు సత్యం,ఎస్.జె జ్యువలరీ పొట్లపూడి రాజేష్, జివిఆర్ నాయుడు,పలుకూరు ముత్యాలయ్య, వినుకొండ ధనంజయ,నాగిరెడ్డి చంద్రశేఖర్ రెడ్డి,చేవూరు చెంగయ్య, కొమ్మూరి రాజశేఖర్,నిత్య కృష్ణారెడ్డి, సులేమాన్,బల్లి ముత్యాలయ్య మావుదూరు అయ్యప్ప, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

# బి టి ఎ ఆధ్వర్యంలో ఘనం గా మహాత్మ జ్యోతిరావ్ పూలే జయంతి వేడుకలు.

స్వర్ణ సాగరం (నాయుడుపేట) ఎప్రిల్ 11.



మహాత్మ జ్యోతిరావు పూలే 199వ జయంతి సందర్భంగా నాయుడుపేట అంబెడ్కర్ విగ్రహ ప్రాంగణంలో శనివారం బిటిఏ ఆధ్వర్యంలో జ్యోతిరావు పూలే జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా బి టి ఏ నాయకులు జ్యోతిరావు పూలే దంపతుల విగ్రహాలకు పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా నాయుడుపేట ఎంఈఓ-2 బాణాల మునిరత్నం మాట్లాడుతూ కుల వివక్ష అణిచివేతకు వ్యతిరేకంగా పోరాడి సమాజంలో మార్పు తీర్చు రావడం కోసం పూలే దంపతులు ఎనలేని కృషి చేశారని కొనియాడారు.సత్యశోదక్ సంస్థను స్థాపించి సమాన హక్కుల కోసం పోరాడిన పూలే దంపతులు మహిళా విద్యకు పునాదివేశారన్నారు. అలాగే మహిళా పాఠశాలను ప్రారంభించి, విద్యా విస్తరణకు విశేష కృషి చేశారని తెలియజేశారు. నేటి యువతరం వారి ఆశయాలను అనుసరిస్తూ సమాజానికి తమ వంతు సేవ చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో తిరుపతి జిల్లా బి టి ఎ గౌరవాధ్యక్షుడు గుంపెర్ల.సుబ్రహ్మణ్యం,జిల్లాప్రధాన కార్యదర్శి టి.నాగరాజు,రాష్ట్ర అదనపుకార్యదర్శి పి . రామకృష్ణ,నాయుడుపేట బి టి ఎ ప్రధాన కార్యదర్శి సుబ్రమణ్యం, తల్లంపాడు జడ్పీ హైస్కూల్ ప్రధానోపాధ్యాయులు జె .వెంకటరావు,పి.చంద్రయ్య, బొడ్డు.బాబు,లక్ష్మీపతి, కొల్లు.కృష్ణయ్య,జీవన్,తడ, సూళ్లూరుపేట,దొరవారి సత్రం,చిట్టమూరు,పెళ్లకూరు,ఓజిలి, మండలాల బి టి ఏ అధ్యక్షులు,ప్రధాన కార్యదర్శులు, సభ్యులు పాల్గొన్నారు.

# పూలే ఆశయ సాధనే కూటమి ప్రభుత్వ లక్ష్యం

బీసీల అభ్యున్నతికి పెద్దపీట: ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి

కోవూరు, స్వర్ణ సాగరం, ఏప్రిల్ 11:



మహాత్మా జ్యోతిరావు పూలే అడుగుజాడల్లో నడుస్తూ, వెనుకబడిన వర్గాల ఆర్థిక, రాజకీయ ఎదుగుదల కోసం కూటమి ప్రభుత్వం చిత్తశుద్ధితో పనిచేస్తోందని కోవూరు ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి పేర్కొన్నారు. శనివారం నెల్లూరు మాగుంట లేఅవుట్‌లోని తన కార్యాలయంలో మహాత్మా పూలే జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పూలే చిత్రపటానికి పూలమాలలు వేసి ఆమె ఘనంగా నివాళులర్పించారు.

**అనంతరం ఎమ్మెల్యే ప్రశాంతి రెడ్డి మాట్లాడుతూ కీలక అంశాలను ప్రస్తావించారు:**సామాజిక సమానత్వం..ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నేతృత్వంలోని ప్రభుత్వం పూలే ఆశించిన సామాజిక సమానత్వం దిశగా అడుగులు వేస్తోందని, బీసీల కోసం అనేక సంక్షేమ పథకాలను అమలు చేస్తోందని స్పష్టం చేశారు.

**విద్యే మూలాధారం:**మహిళా విద్యే సామాజిక మార్పుకు అసలైన పునాది అని నమ్మిన పూలే దంపతుల కృషి నేటికీ ఆదర్శప్రాయమని కొనియాడారు. కుల వివక్ష లేని సమాజం కోసం ఆయన చేసిన పోరాటం చరిత్రలో సుస్థిర స్థానం సంపాదించుకుందని అన్నారు.

**నియోజకవర్గ అభివృద్ధి:**అణగారిన వర్గాల గొంతుకగా నిలిచిన పూలే స్ఫూర్తితోనే, కోవూరు నియోజకవర్గంలోని ప్రతి పేదవాడికి ప్రభుత్వ ఫలాలు అందేలా నిరంతరం కృషి చేస్తున్నామని వెల్లడించారు.

# జ్యోతిరావు పూలే విగ్రహానికి పూలమాలవేసి శ్రద్ధాంజలి ఘటించిన ఫిరోజ్ అహమద్





బంగారుపాలెం.స్వర్ణసాగరం. ఏప్రిల్ 11

జ్యోతిరావు పూలే జన్మదిన సందర్భంగా చిత్తూరులోని జ్యోతిరావు పూలే విగ్రహానికి గజమాలవేసి ఘన నివాళులర్పించిన చిత్తూరు జిల్లా ముస్లిం ఐక్యవేదిక అధ్యక్షులు షేక్ ఫిరోజ్ అహ్మద్ అను ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సమాజంలో సగభాగమైన మహిళలు అభివృద్ధి చెందకుండా సమాజం పురోగతి చెందదని పూలే నమ్మాడని అందుకే స్త్రీల విద్యావంతుల కావాలని భావించాడు ఇతరులకు ఆదర్శంగా ముందు తన భార్య సావిత్రిని చదివించాడు సావిత్రిబాయిని 1846–1847 లో అహ్మదాబాదులో టీచర్ ట్రయినింగ పంపించాడు అందరికి సమానత్వం కల్పించాలని నాటి అనంతరంకు వినతిపత్రం సమర్పించిన మహాత్మ పూలే తన భార్య సావిత్రిబాయి తో కలిసి 1848లో 9 మందితో దేశంలోనే తొలి బాలికల పాఠశాలను ప్రారంభించారు పోలే దంపతులు అనేక సంస్కరణాలు చేపట్టి సామాజిక విప్లవానికి బాటలు వేశారని అన్నారు.ఈ కార్యక్రమంలో చిత్తూరు జిల్లా ముస్లిం ఐక్య వేదిక అధ్యక్షులు షేక్ ఫిరోజ్ అహ్మద్ అను,జిల్లా వైయస్సార్ మైనార్టీ ప్రధాన కార్యదర్శి జైనుల్ భాయ్,అడ్వకేట్ అబ్దుల్లా అజీజ్ బాయ్, మరియు సంతపేట షౌకత్, రషీద్ బాయ్, రహీమ్ బాయ్, బాబు బాయ్,గౌస్ మొహిద్దీన్ తదితరులు పాల్గొన్నారు

# జననేతకు ఘన సన్మానం

స్వర్ణ సాగరం కె వి బి పురం:




తిరుపతి జిల్లా కె వి బి పురం మండల కేంద్రంలోని గౌతమ్ విజ్ఞాన్ ఇంగ్లీష్ మీడియం స్కూల్ కరస్పాండెంట్లు నారాయణ స్వామి మరియు కుమార్‌లు సంయుక్తంగా కేవీబీపురం జనసేన పార్టీ మండల అధ్యక్షులు వి. థామస్ ని ఘనంగా సన్మానించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, థామస్ నిరంతరం చేస్తున్న సామాజిక సేవలను ప్రత్యేకంగా కొనియాడారు. ముఖ్యంగా కళాత్తురు, పాతపాలెం, ఒళ్ళూరు గ్రామాలలో వరద విపత్తు సంభవించిన సమయంలో ఆయన చూపిన చొరవను అభినందించారు.వరద బాధితులైన విద్యార్థులకు, గ్రామస్తులకు థామస్ తో పాటు జనసేన పార్టీ నాయకులు సత్యవేడు నియోజకవర్గ ఇన్‌చార్జ్ లావణ్య కుమార్, ఐటీ వింగ్ అధ్యక్షులు సురేష్ మరియు జనసైనికులు అందించిన సహాయ సహకారాలను గుర్తుచేసుకున్నారు. ఆపత్కాలంలో పార్టీ తరపున వారు చేసిన సేవలు అమోఘం అని ప్రశంసించారు.కార్యక్రమంలో పాఠశాల సిబ్బంది, స్థానిక జనసేన నాయకులు సతీష్,విజయ్ కుమార్,చైతన్య,భారత్ సందీప్,సింసన్,హరేష్ ,విక్రమ్,రాజేష్, విజయ్, పాపయ్య కార్యకర్తలు పాల్గొన్నారు.

స్వర్ణసాగరం
జాతీయ తెలుగు దినపత్రిక



# అంగన్వాడి ఐసిడిఎస్ ప్రాజెక్టు 8 వ పోషక్ పక్వాడ 2026 కార్యక్రమం





**బంగారుపాళ్యం.స్వర్ణసాగరం. ఏప్రిల్ 11**

బంగారుపాళ్యం మండలంలోని ఐసిడిఎస్ ప్రాజెక్టు పరిధిలోని అంగన్వాడి కేంద్రాలైన మొగిలిమిట్టూరు కాటప్పగారిపల్లి గ్రామాల్లో ఎనిమిదవ పోషక్ పక్వాడ 2026 కార్యక్రమాన్ని శనివారం నిర్వహించారు.ఈ సందర్భంగా సిడిపిఓ వినీత శ్రీ మాట్లాడుతూ, ఆరోగ్యకరమైన ఎదుగుదలకు పోషక ఆహారాన్ని పిల్లలకు ఇవ్వాలని, రోగ నిరోధక శక్తిని పెంచుతుందని, మెదడు అభివృద్ధికి సహాయపడుతుందని తెలియజేశారు. పౌష్టికాహారాన్ని తిందాం - ఆరోగ్యంగా ఉందాం అని పిల్లలకు తెలియజేశారు. మంచి పోషకాలు కలిగిన ఆహారాలను తయారుచేసే వంటల పోటీలను నిర్వహించారు. తల్లులతో పాటు తండ్రులు కూడా (మగవారు ) ఈ వంటల పోటీలలో పాల్గొన్నారు. వాటి విలువలపై అందరికీ అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమం నందు సూపర్వైజర్లు బి పహమీద బేగం, అంగన్వాడి కార్యకర్తలు జి.రత్నమ్మ,టీ. సుజాత పిల్లల తల్లిదండ్రులు గ్రామస్తులు పాల్గొన్నారు.

# నాయుడుపేటలో జ్యోతిరావు పూలే 199వ జయంతి సందర్బంగా నివాళు లర్పించిన రాష్ట్ర షెడ్యూల్ కులాల కమిషన్ సభ్యులు డాక్టర్ శ్రీపతి బాబు.

**స్వర్ణ సాగరం (నాయుడుపేట) ఏప్రిల్11.**

అట్టడుగు వర్గాల కోసం పోరాడిన సంఘసంస్కరణ మహాత్మ జ్యోతిరావు పూలే అణగారిన వర్గాల స్త్రీల అభ్యున్నతి కోసం కృషిచేసిన మహానుభావుడు జ్యోతిరావు పూలే అని రాష్ట్ర ఎస్సీ కమిషన్ సభ్యులు డాక్టర్ శ్రీపతి బాబు అన్నారు.శనివారం తిరుపతి జిల్లా నాయుడుపేట పట్టణంలోని ఆర్టీసీ బస్టాండ్ వద్ద మహాత్మ జ్యోతిరావు పూలే 199వ జయంతి సందర్భంగా విగ్రహానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా రాష్ట్ర ఎస్సీ కమిషన్ సభ్యులు డాక్టర్ శ్రీపతి బాబు మాట్లాడుతూ మహాత్మ జ్యోతిరావు పూలే ఒక గొప్ప సంఘ సంస్కరణ కర్త అని భారత దేశంలో సామాజిక న్యాయం సమానత్వం విద్యకు మార్గదర్శకుడు అని అన్నారు. ప్రతి సంవత్సరం ఏప్రిల్ 11వ తేదీ మహాత్మ జ్యోతిరావు పూలే జయంతిని ఘనంగా జరుపుకుంటారని తెలిపారు.1827లో మహారాష్ట్రలో జన్మించిన జ్యోతిరావు పూలే బడుగు,బలహీన వర్గాల కుల వివక్షకు వ్యతిరేకంగా పోరాటానికి మరియు అందరికీ మహిళలకు అణగారిన వర్గాలకు విద్యకు ప్రోత్సహించడానికి తన జీవితాన్ని అంకితం చేశారన్నారు.తన భార్య సావిత్రిభాయి పూలేతో కలిసి భారత దేశంలో బాలికల కోసం మొట్ట మొదటి పాఠశాలను ప్రారంభించారని తెలిపారు. మనందరం కలిసి మహాత్మా జ్యోతిరావు పూలే అడుగుజాడల్లో నడుద్దాం అని కొనియాడారు.ఈ కార్యక్రమంలో సులూరుపేట నియోజకవర్గ బీసీ సంఘం అధ్యక్షులు జువ్వలపాటి మస్తాన్, ఎస్కే ఖలీల్,మాజీ మున్సిపల్వైస్చైర్మన్అత్తికాయలసుబ్రహ్మణ్యం,జివిఆర్ ~నాయుడు,పలుకూరు



ముత్యాలయ్య,సులేమాన్,దార్ల మోహన్, తదితరులు పాల్గొన్నారు.

# శ్రీ సరస్వతి ట్రేడర్స్ బాణసంచా దుకాణంలో తప్పిన పెను ప్రమాదం.

### ఊపిరి పిల్చుకున్న ప్రజలు.



**స్వర్ణ సాగరం (నాయుడుపేట) ఏప్రిల్ 11.**

తిరుపతి జిల్లా సూళ్లూరుపేట నియోజకవర్గం నాయుడుపేట పట్టణ పరిధిలోని మాలాయికోట మునిరత్నం కాలనీ సమీపంలో రహదారి పక్కనే ఉన్న సరస్వతి ట్రేడర్స్ పేరుతో ఉన్న బాణాసంచ దుకాణంలో శుక్రవారం అర్ధరాత్రి సమయంలో విద్యుత్ షార్ట్ సర్క్యూట్‌తో అగ్నిప్రమాదం చోటు చేసుకుంది.బాణా సంచ దుకాణంలో నిల్వ ఉన్న టపాసులకు మంటలు వ్యాపించి కాలిపోయాయి..దీంతో అర్ధరాత్రి సమయంలో సరస్వతి ట్రేడర్స్ బాణాసంచ దుకాణంలో నుంచి పొగలు కమ్ముకోవడంతో అటువైపుగా వెళుతున్న వారు భయభ్రాంతులకు గురైన సంఘటన చోటు చేసుకుంది..ఈ విషయమై అగ్నిమాపక శాఖ, పోలీస్ అధికారులకు సమాచారం అందించడంతో నాయుడుపేటతో పాటు సూళ్లూరుపేట,వెంకటగిరికి చెందిన అగ్నిమాపక కేంద్రాల నుంచి అగ్నిమాపక యంత్రాలు హుటాహుటీన సంఘటన స్థలం వద్దకు చేరుకున్నాయి.. పెనుప్రమాదం సంభవించకుండానే కాలుతున్న బాణాసంచను ఆర్పివేశారు.దుకాణంలో బాణా సంచ భారీగా నిల్వ చేసి ఉండడం, బాణా సంచ దుకాణ సమీపంలోనే పలు దుకాణాలు ఏర్పాటు చేసి ఉండడం, నిత్యం ఈ రహదారిపై వాహన దారులు, ప్రజలు రాకపోకలు రాకపోకలు జరుపుతున్న నేపథ్యంలో పెనుప్రమాదం తప్పినట్లయ్యింది. ముఖ్యంగా నిత్యం వాహనాలతో రద్దీగా ఉండే రహదారి పక్కన, జనవాసాలకు పక్కన బాణాసంచ దుకాణంకు అధికారులు అనుమతులు ఎలా ఇచ్చారని ప్రజలు బాహాటంగా విమర్శించారు. ఏదైన ప్రమాదం జరిగిఉంటే ఏవరు బాధ్యులని స్థానికులు ప్రశ్నిస్తున్నారు.

# టిడిపి కార్యాలయంలో జ్యోతిరావు పూలె 200 వ జయంతి వేడుకలు



**బంగారుపాలెం.స్వర్ణసాగరం. ఫిబ్రవరి 11**

బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి కులవివక్ష పోరాట యోధుడు, స్త్రీ జనోద్ధారకుడు సమసమాజ స్థాపనకోసం నిరంతరం శ్రమించినగొప్ప దార్శికుడు మహాత్మా జ్యోతిరావు పూలే 200 వ జయంతి వేడికలు శనివారం బంగారుపాళ్యం మండల తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో పూతలపట్టు ఎమ్మెల్యే మురళి మోహన్, మార్కెట్ కమిటీ చైర్మన్ భాస్కర్ నాయుడు,, మండల పార్టీ అధ్యక్షులు ధరణి ప్రసాద్,మండల కార్యదర్శి బుసా జనార్ధన్ గౌడ్, చిత్తూరు జిల్లా బిసి ఈడిగ సాధికార సమితి అధ్యక్షులు బుసా నాగరాజు గౌడ్ ఆధ్వర్యంలో మహాత్మా జ్యోతిరావు పూలే చిత్రపటానికి పూలమాలలు వేసి పూజలు నిర్వహించి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో బంగారు పాళ్యం మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ ,యన్.పి.జయచంద్రనాయుడు,చిత్తూరు పార్లమెంటు టిడిపి మాజీ ప్రధాన కార్యదర్శి కోదండయాదవ్,బంగారు పాళ్యం సింగిల్ విండో చైర్మన్ బెజవాడ హేమచంద్ర నాయుడు,బెస్త కార్పోరేషన్ డైరెక్టర్ అమరాతి, టిడిపి నాయకులు రాధాక్రిష్ణ బి.లోకనాధనాయుడు,జనసేన పార్టీ నాయకులు బాలు, తెలుగు యువత ఎర్రండ్ల పల్లి అశోక్,రమేష్ ,రఘు,హరిబాబు, జాకీర్ హుస్సేన్,నాసీర్ ఖాన్, తదితరులు పాల్గొన్నారు.

# పూతలపట్టులో ఘనం గా మహాత్మ జ్యోతిరావ్ పూలే 199వ జయంతి ఉత్సవవేడుకలు







**పూతలపట్టుస్వర్ణ సాగరం ఎప్రిల్ 11.**

మహాత్మ జ్యోతిరావు పూలే 199వ జయంతి సందర్భంగా పూతలపట్టుల వెలసిన జ్యోతిరావు పూలే విగ్రహానికి గజ పూలమాలల వేసి మండలబీసీ నాయకుల నివాళులర్పించారుఈ సందర్భంగా బిసి నాయకులు మాట్లాడుతూ కుల వివక్ష అణిచివేతకు వ్యతిరేకంగా పోరాడి సమాజంలో మార్పు తీర్చు రావడం కోసం పూలే దంపతులు ఎనలేని కృషి చేశారని కొనియాడారు.సత్యశోదక్ సంస్థను స్థాపించి సమాన హక్కుల కోసం పోరాడిన పూలే దంపతులు మహిళా విద్యకు పునాదివేశారన్నారు. అలాగే మహిళా పాఠశాలను ప్రారంభించి, విద్యా విస్తరణకు విశేష కృషి చేశారని తెలియజేశారు. నేటి యువతరం వారి ఆశయాలను అనుసరిస్తూ సమాజానికి తమ వంతు సేవ చేయాలని కోరారు. బహుజన కులాల బ్రతుకుల్లో చేతన నింపిన సామాజిక విప్లవకారుడు మహాత్మ పూలే అన్నారు అందరికీ విద్య సమాన హక్కుల కోసం మానవాదులతో ఎన్నో పోరాటాలు చేశారని తెలిపారు అంబేద్కర్ గారు కూడా పూలే గారిని గురువుగా పాటించుకోవడం జరిగింది అన్నారు ఈ కార్యక్రమంలో మండల బీసీ నాయకులు యతీష్ ఎంపిటిసి .వేణు. స్టూడియో రమణ. నాగరాజా. సుబ్రహ్మణ్యం. వాసు ఆచారి. రాజేంద్ర.ప్రసాద్ డాక్టర్ జీవరత్నం. జైపాల్. షణ్ముగం .రాజేంద్ర.మాసిలామని. సుందర్ రాజ్ తదితరులు పాల్గొన్నారు

# శ్రీకి రెడ్డి భాస్కర్ రెడ్డిని పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే కిలివేటి సంజీవయ్య

### అత్తివరం పికాసా ఎండీ మాతృమూర్తి మృతి పట్ల ప్రగాఢ సానుభూతి తెలిపిన మాజీ శాసనసభ్యులు

### చెన్నూరు గ్రామంలో నివాసానికి వెళ్లి భాస్కర్ రెడ్డిని ఓదార్చిన కిలివేటి సంజీవయ్య



**స్వర్ణ సాగరం ఓజిలి ఏప్రిల్ 11:**

గూడూరు మండలం చెన్నూరు గ్రామానికి చెందిన ప్రముఖ పారిశ్రామికవేత్త, పికాసా కంపెనీ మేనేజింగ్ డైరెక్టర్ శ్రీకి రెడ్డి భాస్కర్ రెడ్డి ని సూళ్లూరుపేట నియోజకవర్గ సమన్వయకర్త, మాజీ ఎమ్మెల్యే కిలివేటి సంజీవయ్య శనివారం పరామర్శించారు. భాస్కర్ రెడ్డి మాతృమూర్తి వజ్జరమ్మ ఇటీవల మృతి చెందారు. విషయం తెలుసుకున్న సూళ్లూరుపేట మాజీ శాసనసభ్యులు కిలివేటి సంజీవయ్య విచారం వ్యక్తం చేశారు.శనివారం గూడూరు మండలం చెన్నూరు గ్రామానికి చేరుకుని భాస్కర్ రెడ్డి నివాసానికి కిలివేటి సంజీవయ్య , వారి మాతృమూర్తి చిత్రపటానికి నివాళులర్పించారు. అనంతరం భాస్కర్ రెడ్డిని మరియు వారి కుటుంబ సభ్యులను పరామర్శించి, వారికి తన ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. ఈ కష్ట సమయంలో ఆ కుటుంబానికి భగవంతుడు ధైర్యాన్ని ప్రసాదించాలని ఆయన ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్సిపి నాయకుడు పిండుకూరు మధుసూదన్ రెడ్డి ఉన్నారు.

# నేడు పేట పురవీధుల్లో విద్యుత్ సరఫరాకు అంతరాయం.

**నాయుడుపేట ఏఈ ఎన్. శివశంకర్.**

**స్వర్ణ సాగరం (నాయుడుపేట) ఏప్రిల్ 11.**



తిరుపతి జిల్లా నాయుడుపేట టౌన్ 33/11కేవీ సబ్ స్టేషన్ మరమ్మత్తుల చేయడం కోసం ఆదివారం ఉదయం 8 గంటల నుండి 10 గంటల వరకు విద్యుత్తు సరఫరాకు అంతరాయం ఉంటుందని నాయుడుపేట విద్యుత్ శాఖ ఎ ఈ ఈ ఎన్. శివ శంకర్ ఒక ప్రకటనలో తెలిపారు.అలాగే నాయుడుపేట టౌన్ సబ్ స్టేషన్ నుండి వెళ్లే 11 కెవి సప్తగిరి ఫీడర్ లో కరెంటు స్తంభాలు,కండక్టర్ వైరు డ్యామేజ్ కారణంగా నూతన కండక్టర్ వైర్ మార్చుటకు అత్యవసర మరమ్మత్తుల చేసేందుకు ఉదయం 09 :00 గంటల నుండి మధ్యాహ్నం 4:00 గంటల వరకు విద్యుత్తు సరఫరాకు అంతరాయం ఉంటుందని తెలిపారు.నాయుడుపేట పట్టణం లోని బి ఎం ఆర్ నగర్,బాలాజీ గ్రీన్ సిటి,భూపయ్య కాలనీ,కోళ్ల ఫారం,ఆవని హోమ్స్,కాళహస్తి బైపాస్ రోడ్ ప్రాంతాల్లో విద్యుత్ సరఫరా నిలిపివేయబడునని తెలియజేశారు.పట్టణ ప్రజలు,విద్యుత్తు వినియోగదారులు తమ శాఖ సిబ్బందికి సహకరించగలరని కోరారు.

# మిరియాల బాబా గౌసియా ఆశ్రమం విచ్చేసిన హై కోర్టు బార్ కౌన్సిల్ సభ్యులు

### విచ్చేసిన ప్రముఖులను సన్మానించి పీఠాధిపతి ఖ్వాజా జుబేర్ హయాత్ ఖాదరీ

**రేణిగుంట స్వర్ణ సాగరం ఏప్రిల్ 11**





మిరియాల బాబా గౌసియా ఆశ్రమాన్ని ఆంధ్ర ప్రదేశ్ హై కోర్టు బార్ కౌన్సిల్ సభ్యులు ఉప్పలపాటి శ్రీనివాసు రాజు, హై కోర్టు న్యాయవాది షేక్ బాజీ, బీజేపీ లీగల్ సెల్ కన్వీనర్ ప్రతాప్ రెడ్డి, తిరుపతి జిల్లా బీజేపీ మైనారిటీ అధ్యక్షులు ఎస్ మస్తాన్ విచ్చేసారు. వారిని ఆశ్రమ పీఠాధిపతి ఆంధ్ర ప్రదేశ్ మషాయక్ అసోసియేషన్ తిరుపతి జిల్లా కార్యదర్శి ఖ్వాజా జుబేర్ హయాత్ ఖాదరీ, ఆశ్రమ ట్రస్టీలు ఘనంగా స్వాగతం పలికారు, పీఠాధిపతి ఖ్వాజా జుబేర్ హయాత్ ఖాదరీ ప్రత్యేక ఫాతెహా నిర్వహించి వారిని ఆశీర్వదించి దుశ్శాలువాతో ఘనంగా సత్కరించారు. విచ్చేసిన ప్రముఖులు ఆశ్రమాన్ని కుల మతాలకు అతీతంగా నిర్వహిస్తున్నందుకు పీఠాధిపతి కి ప్రత్యేక అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆంధ్ర ప్రదేశ్ మషాయక్ అసోసియేషన్ రేణిగుంట అధ్యక్షులు రైటర్ మహబూబ్ బాషా, ఆశ్రమ శిష్యబృందం సత్తార్ ఖాదరీ, జిలానీ, బాలాజీ తదితరులు పాల్గొన్నారు.

## బిసివై పార్టీ కి సంపూర్ణ మద్దతు ఇచ్చిన సమాజ్ వాది పార్టీ రాష్ట్ర అధ్యక్షులు పాశం వెంకటేశ్వర్లు యాదవ్



కనిగిరి స్వర్ణ సాగరం ఏప్రిల్ 11

మంగళగిరి బిసివై జాతీయ అధ్యక్షులు బోడె రామచంద్ర యాదవ్ చేపట్టిన అమరనిరాహార దీక్షకు సమాజ్ వాది పార్టీ రాష్ట్ర అధ్యక్షులు పాశం వెంకటేశ్వర్లు యాదవ్ మద్దతుగా పలికి ఆయన మాట్లాడుతూ రాష్ట్రములో, కూటమి పార్టీ వచ్చినప్పటి నుంచి ఎస్సి, ఎస్టీ, బీసీ మైనారిటీ ల పై, దాడులు పెరిగాయని, నిరుద్యోగ యువతకు జాబ్ నోటిఫికేషన్ ఎక్కడ అని ప్రశ్నించారు. నిరుద్యోగ భృతి ఏమైంది అని, దుయబట్టినారు. బీసీలకు రక్షణ చట్టం చేయాలనీ డిమాండ్ ఆయన డిమాండ్ చేసినారు.రాబోయే రోజుల్లో ప్రజా సమస్యల పోరాటంలో మేము కూడా ముందుంటామని ఈ నిరాహార దీక్ష కు పెట్టిన డిమాండ్ లు అన్ని పరిశరించాలని బోడె రామ చంద్ర యాదవ్ కు ఏమి జరిగిన ఎస్సి, ఎస్టీ, బీసీ, మైనారిటీ వాళ్ళు విశ్వ రూపం ఏంటో చూపిస్తారని ఆయన తెలిపారు.

# కనిగిరిలో ఘనంగా పూలే జయంతి

### ఘనంగా నివాళులర్పించిన దళిత బహుజన నాయకులు



కనిగిరి స్వర్ణ సాగరం ఏప్రిల్ 11

సామాజిక విప్లవకారుడు, బహుజన వైతాళికుడు మహాత్మా జ్యోతిరావు పూలే జయంతి వేడుకలు కనిగిరి పట్టణంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా స్థానిక ఆర్ అండ్ బి (=ఢదీ) గెస్ట్ హౌస్ ఆవరణలో ఉన్న పూలే విగ్రహానికి దళిత బహుజన సంఘాల నాయకులు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ, దేశంలో అణగారిన వర్గాల విద్యాభివృద్ధికి, మహిళా సాధికారతకు పూలే చేసిన కృషి చిరస్మరణీయమని కొనియాడారు. కుల వివక్ష లేని సమాజ స్థాపన కోసం ఆయన తన జీవితాన్ని ధారపోశారని, ఆయన ఆశయ సాధన కోసం ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు.ముఖ్యంగా బహుజన బిడ్డలు విద్యావంతులైనప్పుడే సామాజిక సమానత్వం సాధ్యమవుతుందని పూలే ఆనాడే చాటిచెప్పారని గుర్తుచేశారు. ప్రభుత్వాలు ఆయన ఆశయాలకు అనుగుణంగా బహుజన సంక్షేమానికి పెద్దపీట వేయాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ జిల్లా కార్యదర్శి సయ్యద్ యాసిన్,వైసీపీ యసి సెల్ రాష్ట్ర కార్యదర్శి కటికల వెంకటరత్నం, డిహెచ్పిఎస్ జిల్లా కార్యదర్శి పందిటి మోహన్,వెళుతుర్ల మీరవాలి, రజక సంఘం కనిగిరి మండల అధ్యక్షుడు పులి రాయుడు, దళిత హక్కుల వేదిక జిల్లా అధ్యక్షుడు గోన దానయ్య, రజక సంఘం టౌన్ అధ్యక్షులు వెంకటేశ్వర్లు, బలసాని యెహోషువ తదితరులు పాల్గొన్నారు

# "సామాజిక ఉద్యమకారుడు , పూలే ఆశయ సాధనే మన లక్ష్యం"

### -- కనిగిరి వైసీపీ ఇన్చార్జి డాక్టర్ దద్దాల



కనిగిరి స్వర్ణ సాగరం ఏప్రిల్ 11

భారతదేశ సామాజిక ముఖచిత్రాన్ని మార్చిన మహనీయుడు,అణగారిన వర్గాల ఆశాజ్యోతి మహాత్మా జ్యోతిబా పూలే 199వ జయంతి వేడుకలు కనిగిరి పట్టణంలో అత్యంత వైభవంగా జరిగాయి.శనివారం స్థానిక ఆర్ అండ్ బి (=ఢదీ) గెస్ట్ హౌస్ సమీపంలో ఉన్న పూలే విగ్రహానికి కనిగిరి నియోజకవర్గ వైసీపీ ఇన్చార్జి దద్దాల నారాయణ యాదవ్ పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.ఈ సందర్భంగా దద్దాల నారాయణ యాదవ్ మాట్లాడుతూ సమాజంలో వేళ్లూనుకున్న కుల వివక్షను పారద్రోలి, ప్రతి ఒక్కరికీ విద్య అందాలని పోరాడిన ధీశాలి పూలే అని కొనియాడారు. ముఖ్యంగా మహిళా విద్య కోసం ఆయన చేసిన విప్లవాత్మక మార్పులు నేటి తరానికి స్ఫూర్తిదాయకమని పేర్కొన్నారు.పూలే కన్న కలలను నిజం చేస్తూ, సామాజిక న్యాయం అందించడమే లక్ష్యంగా తమ ప్రభుత్వం ముందుకు సాగుతోందని ఆయన వివరించారు.సమాజంలోని అట్టడుగు వర్గాల అభ్యున్నతి కోసం ప్రతి ఒక్కరూ పూలే బాటలో నడవాలని ఆయన పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ చైర్మన్ షేక్ అబ్దుల్ గఫార్, మడతల కస్తూరి రెడ్డి, వై ఎం ప్రసాద్ రెడ్డి, చింతగుంట్ల సాల్మన్ రాజు,కటికల వెంకటరత్నం,రాచపూడి మాణిక్యరావు, గూడూరి అబ్రహం లింకన్, తమ్మనేని సుజాత,వేసపోగు గురు ప్రసాద్, సిరుప గోవర్ధన్ రెడ్డి, డాక్టర్ షేక్ నాయబ్ రసూల్,బలసాని యెహోషువ,గొబ్బిళ్ళ శ్రీనివాస్ యాదవ్, దద్దాల రాములు, షేక్ సన్నీ, షేక్ మున్నా , కొండయ్య, కార్ శ్రీను, తదితరులు పాల్గొన్నారు.

# జిల్లా సర్పంచుల సంఘం అధ్యక్షులు మాజీ సర్పంచ్ కోకా ప్రకాష్ నాయుడుజిల్లా సర్పంచుల సంఘం అధ్యక్షులు మాజీ సర్పంచ్ కోకా ప్రకాష్ నాయుడు





### జన్మదిన వేడుకలు

బంగారుపాలెం.స్వర్ణసాగరం. ఏప్రిల్ 11

బంగారుపాలెం మండల పరిధిలోని 170 గొల్లపల్లి సర్పంచ్ తెలుగుదేశం పార్టీ జిల్లా సర్పంచుల సంఘం అధ్యక్షులు చిత్తూరు పార్లమెంటు పార్టీ కార్యదర్శి కోక ప్రకాష్ నాయుడు జన్మదిన సందర్భంగా బంగారుపాలెం మండలంలోని 170 గొల్లపల్లి గ్రామంలో గ్రామ దేవత సత్యమ్మ తల్లికి. పూజలు నిర్వహించి జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు ఈ కార్యక్రమంలో పూతలపట్టు ఎమ్మెల్యే మురళీమోహన్. తెలుగుదేశం పార్టీ గౌరవ అధ్యక్షులు ఎన్ పి . జయప్రకాష్. మండల పార్టీ అధ్యక్షులు ధరణి నాయుడు. మండల తెలుగుదేశం పార్టీ ఉపాధ్యక్షులు లోకల్ నా యుడు.బంగారుపాళ్యం మండల తెలుగుదేశం పార్టీ క్లస్టర్ ఇంచార్జి వెంకటాపురం మోహన్ నాయుడు,వాసు నాయుడు.రమణ,హరి. ఐరాల మండలం తెలుగుదేశం పార్టీ మహిళా అధ్యక్షురాలు లత.ఐదు మండలాల తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు బంగారుపాలెం మండలం తెలుగుదేశం పార్టీ నాయకులు మాజీ మార్కెట్ చైర్మన్ జయచంద్ర నాయుడు. మార్కెట్ చైర్మన్ భాస్కర్ నాయుడు. మండల ప్రధాన కార్యదర్శి జనార్దన్ గౌడ్. రాధా. జిల్లా తెలుగుదేశం పార్టీ బీసీ సెల్ మాజీ సర్పంచి మాజీ ఎంపీటీసీ.అధ్యక్షులు కోదండ యాదవ. విజయ నాయుడు. జనసేన పార్టీ నాయకులు బాలు. జిల్లా నాయకులు మండల నాయకులు. కూటమి నాయకులు కార్యకర్తలు భారీగా తరలి వెళ్లి కోక ప్రకాష్ నాయుడుకు 59వ జన్మదిన సందర్భంగా ఆయనకు సాలువలుకప్పి సన్మాన కార్యక్రమం చేపట్టారు అనంతరం అన్నదాన కార్యక్రమం చేపట్టారు.ఈ కార్యక్రమంలో సర్పంచులు ఎంపీటీసీలు తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు, అభిమానులు పలువురు పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# మహాత్మ జ్యోతిరావు పూలే విగ్రహానికి పూలమాలవేసి నివాళిలు అర్పించిన శాసనసభ్యులు,ఒంగోలు పార్లమెంట్ టిడిపి అధ్యక్షులు డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి

కనిగిరి స్వర్ణ సాగరం ఏప్రిల్ 11

సమాజములో అణగారిన వర్గాల అభ్యున్నతి వారి విద్యాభివృద్ధి కోసం కృషి చేసిన గొప్ప సంస్కర్త మానవతావాది మహాత్మ జ్యోతిరావు పూలే అని ఎమ్మెల్యే డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి తెలిపారు.జ్యోతిరావు పూలే జయంతి సందర్భంగా శనివారం కనిగిరి లోనే స్థానిక ఆర్ అండ్ బి గెస్ట్ హౌస్ వద్ద ఉన్న మహాత్మ జ్యోతి రావు పూలే విగ్రహానికి ఎమ్మెల్యే ఉగ్ర నరసింహారెడ్డి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే ఉగ్ర నరసింహ రెడ్డి మాట్లాడుతూ మహాను భావుడు జ్యోతిరావు పూలే సమాజంలో అణగారిన వర్గాల అభ్యు న్నతికి విశేషంగా కృషి చేసిన గొప్ప సామాజిక సంస్కర్త అని కొని యాడారు.మహిళల విద్యాభివృద్ధికి ఆయన చేసిన సేవల వల్లనే నేడు మహిళలు అన్ని రంగాల్లో ముందంజలో ఉన్నారని పేర్కొ న్నారు. యువత ఆయన స్ఫూర్తిని ఆదర్శంగా తీసుకుని సమాజ అభివృద్ధికి కృషి చేయాలని పిలుపు నిచ్చారు.విద్య లేనివాడు వివేకాన్ని కోల్పోతాడు,వివేకం లేనివాడు నైతికతను కోల్పోతాడు, నైతికత లేనివాడు అభివృద్ధిని కోల్పోతాడు అని ఆయన చేసిన బోధనలు ప్రతీ ఒక్కరూ గుర్తుంచుకోవాలన్నారు.ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.



# అజానుబావుడు జ్యోతి బాపు పూలే:బోలా శీను

### - ఏఎం సి డైరెక్టర్ బోలా



మనుబోలు, స్వర్ణ సాగరం: మహాత్మా జ్యోతిరావు పూలే జయంతి సందర్భంగా ఏఎం సి డైరెక్టర్ బోలా శీను కాగితల పూరులో తన నివాసంలో మాట్లాడుతూ బడుగు, బలహీన వర్గాల అభ్యున్నతికి తన జీవితాన్ని అంకితం చేసిన మహోన్నతుడు సామాజిక సమానత్వానికి మార్గదర్శి విద్యతో అణగారిన వర్గాలకు వెలుగునిచ్చిన మహనీయుడు జ్యోతిరావు పూలే కి ఘన నివాళులు,సామాజిక అసమానతలను ప్రశ్నించి, అణగారిన వర్గాల మహిళల హక్కుల కోసం పోరాడిన గొప్ప సంఘ సంస్కర్త మహాత్మా జ్యోతిరావు పూలే విద్య లేకపోతే జ్ఞానం నశిస్తుంది; జ్ఞానం లేకపోతే నీతి నశిస్తుంది; నీతి లేకపోతే అభివృద్ధి నశిస్తుంది; అభివృద్ధి లేకపోతే సంపద నశిస్తుంది; సంపద లేకపోతే శూద్రులు (వెనుకబడిన వర్గాలు) నాశనమవుతారు."స్త్రీ విద్య పురుషుల సమానత్వానికి పునాది వేసిన తొలి భారతీయ నాయకుడు". మూఢనమ్మకాలకు వ్యతిరేకంగా నిజమైన సత్యాన్ని అన్వేషించిన ఆలోచనాపరుడు"."కుల వివక్షకు, సామాజిక అన్యాయానికి వ్యతిరేకంగా నిర్భయంగా పోరాడిన నిప్పుకణిక". 1848లో పూణేలో బాలికల కోసం మొదటి పాఠశాలను ప్రారంభించారు.వితంతువుల కోసం అభాగ్యులైన పిల్లల కోసం అనాథాశ్రమాలను స్థాపించారు. అటువంటి మహనీయుడికి కేంద్ర ప్రభుత్వం భారతరత్న బిరుదు ఇవ్వాలని కోరారు.

# శ్రీకాళహస్తి తాలూకా జేఏసీ ఎన్నికలు ఏకగ్రీవం,

### చెంచురత్నం యాదవ్‌కు చైర్మన్ బాధ్యతలు -- ఉద్యోగ సమస్యల పరిష్కారానికి హామీ,



స్వర్ణసాగరం -తొట్టంబేడు,

శ్రీకాళహస్తి పట్టణంలోని ఎన్‌జీఓ హోంలో శుక్రవారం నిర్వహించిన తాలూకా స్థాయి ఆంధ్రప్రదేశ్ జాయింట్ యాక్షన్ కమిటీ (జేఏసీ) ఎన్నికలు ఏకగ్రీవంగా ముగిశాయి.ఈ ఎన్నికల్లో చైర్మన్‌గా సి. చెంచురత్నం యాదవ్, సెక్రటరీగా సి. వెంకట కృష్ణయ్య, కో-చైర్మన్‌గా కె. వెంకటాద్రి ఎన్నికయ్యారు. వైస్ చైర్మన్లుగా శివ ప్రసన్న కుమార్, ప్రసాద్ రావు, వెంకయ్యలను ఎంపిక చేశారు.జాయింట్ సెక్రటరీలుగా రామదాసు, సందీప్ ఆనందబాబు,హేమంభరధరరావు, ట్రెజరర్‌గా శ్రీనివాసులు బాధ్యతలు చేపట్టనున్నారు. ఈసీ సభ్యులుగా అరుణ, పీజీ గణేష్ బాబు, రాజశేఖర్, కన్నయ్య, దీపిక, నరేష్, గోపాల్, శ్రీదేవి ఎన్నికయ్యారు.ఈ కార్యక్రమంలో బి.ఎన్. కండ్రిగ, కేవీపీ పురం, తొట్టంబేడు, ఏర్పేడు మండలాలు, అలాగే శ్రీకాళహస్తి రూరల్, టౌన్ ప్రాంతాలకు చెందిన వివిధ శాఖల సంఘ నాయకులు, ఉద్యోగులు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.ఎన్నికైన నూతన జేఏసీ కార్యవర్గం తమపై విశ్వాసం ఉంచిన ఉద్యోగులకు కృతజ్ఞతలు తెలుపుతూ, ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి కట్టుబడి పనిచేస్తామని స్పష్టం చేసింది.ఈ సమావేశానికి తిరుపతి జిల్లా జేఏసీ చైర్మన్ సురేష్ బాబు, సెక్రటరీ వెంకట ముని, రఘు తదితరులు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు.

# మహాత్మ జ్యోతిరావు పూలే గొప్ప సంఘ సంస్కర్త

### మోతూకురి సోమశేఖర్ నాయుడు,పూతలపట్టు టిడిపి సీనియర్ నాయకులు



ఐరాల స్వర్ణ సాగరం ఏప్రిల్ 11

భారతదేశ తొలి సామాజిక విప్లవకర్త, బహుజన పితామహుడు,స్త్రీ విద్యా ఆద్యుడు మహాత్మ జ్యోతిరావు పూలే 109వ జయంతి ఉత్సవాలలో భాగంగా నేడు మహాత్మ జ్యోతిరావు పూలే పటానికి తమ బృందంతో నివాళులు అర్పించిన జై కన్స్ట్రక్షన్స్ అధినేత మరియు చిత్తూరు జిల్లా పూతలపట్టు నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు మోతుకూరి సోమశేఖర్ నాయు డు. ఈ సందర్భంగా ఆయన మాట్లా డుతూ, భారతదేశ స్థితిని,గతిని మార్చి మహిళా అభ్యున్నతి కోసం తమ జీవితాలను త్యాగం చేసిన మహోన్నత వ్యక్తి,భారత దేశ స్ఫూర్తి మహాత్మ జ్యోతిరావు పూలే అని తెలిపారు. ప్రపంచం మొత్తం కొనియాడే డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ గురువుగా కొలిచే మహోన్నత వ్యక్తి మహాత్మ జ్యోతిరావు పూలే అని ఆయన స్ఫూర్తితోనే అంబేద్కర్ బడుగు బలహీన వర్గాల కొరకు పోరాటం చేసి, భారత రాజ్యాంగం రచించి సమాజంలో మార్పు కొరకు తన వంతు కృషి చేశారని తెలిపారు. ఈ దేశంలో మనుధర్మ సిద్ధాంతాన్ని, మూఢవిశ్వాసాలను,మహిళల పట్ల వివక్షతను,రూపుమాపటానికి తమ జీవితం మొత్తాన్ని ధార పోసిన దంపతులే మహాత్మ జ్యోతిరావు పూలే సావిత్రిబాయి పూలే అని వీరు కొనియాడారు. డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ మహాత్మ జ్యోతిరావు పూలేని గురువుగా ఎంచుకున్నారని, ఈ దేశంలో మొట్టమొదటి మహిళా పాఠశాలను,మహిళా ఉపాధ్యాయురాలను తన జీవిత భాగస్వామి సావిత్రిబాయి పూలేని తీర్చిదిద్ది ఈ దేశానికి అంకితం ఇచ్చిన మహోన్నత వ్యక్తిత్వం గల సిసలైన భారతీయులు మహాత్మ జ్యోతిరావు పూలే దంపతులని వీరు తెలియజేశారు. వీరిని ఆదర్శంగా తీసుకొని సమాజంలో తన వంతు బాధ్యతగా పేద బడుగు బలహీన వర్గాల అభివృద్ధి కొరకు తాను తన సంస్థ ద్వారా అన్ని విధాలుగా అండగా ఉంటానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు మరియు తదితరులు పాల్గొన్నారు.

# పోలీసుల విస్తృత తనిఖీలు

స్వర్ణసాగరం -సత్తెనపల్లి



సత్తెనపల్లి పట్టణంలో పోలీసులు విస్తృత స్థాయిలో కార్డెన్ సెర్చ్ నిర్వహించారు. డీఎస్పీ హనుమంతరావు ఆధ్వర్యంలో తెల్లవారుజాము నుంచే ప్రత్యేక బృందాలు ఏర్పడి నాగన్నకుంట, యానాది కాలనీలలో ఇంటింటికి వెళ్లి తనిఖీలు చేపట్టాయి. ఈ సందర్భంగా మోటారు వాహనాల పత్రాలను పరిశీ లించగా సరైన రిజిస్ట్రేషన్, ఇన్సూరెన్స్, డ్రైవింగ్ లైసెన్స్ లేని 32 ద్విచక్ర వాహనాలు, ఒక కారు, ఒక ఆటోను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు.పట్టణంలోని పలు ప్రాంతాల్లో యువకులు గంజాయి వినియోగిస్తున్నారన్న సమాచారం తమకు అందుతోందని డీఎస్పీ తెలిపారు. గంజాయి సేవించడం, విక్రయించడం వంటి అక్రమ కార్యకలాపాలపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ప్రజలు కూడా ఇటువంటి సమాచారం ఉంటే పోలీసులకు తెలియజేయాలని కోరారు.అదేవిధంగా రోడ్డు భద్రతపై అవగాహన కల్పిస్తూ హెల్మెట్ ధరించడం తప్పనిసరి అని సూచించారు. ఇటీవల హెల్మెట్ లేకుండా ప్రయాణించడం వల్ల జరిగిన ప్రమాదాల్లో ప్రాణనష్టం సంభవించిన ఘటనలను గుర్తుచేశారు. ప్రజలు తమ భద్రత కోసం ట్రాఫిక్ నియమాలను తప్పకుండా పాటించాలని, లేనిపక్షంలో చట్టపరమైన చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు.ఈ కార్డెన్ సెర్చ్ ద్వారా పట్టణంలో శాంతి భద్రతలు మరింత బలోపేతం అవుతాయని పోలీసులు పేర్కొన్నారు.

# కోటలో బహుజన యూత్ ఫోర్స్ ఆధ్వర్యంలో మహాత్మ జ్యోతిరావు పూలే జయంతి వేడుకలు





**కోట స్వర్ణసాగరం ఏప్రిల్ 11**

కోట మండలం కోటలోని డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ విగ్రహం వద్ద శనివారం మహాత్మ జ్యోతిరావు పూలే 199వ జయంతి వేడుకలను బహుజన యూత్ ఫోర్స్ బి.వై.ఎఫ్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా బహుజన సమాజ్ పార్టీ ఆంధ్రప్రదేశ్ స్టేట్ కో ఆర్డినేటర్,రిటైర్డ్ జిల్లా జడ్జి పెనుమూరు గుర్రప్ప,తెలంగాణ హైకోర్టు రిటైర్డ్ జడ్జి నిమ్మల నారాయణ గారు,సమాజ చైతన్య సమితి అధ్యక్షులు డాక్టర్ ఉయ్యాల రామకృష్ణ రావు లు విచ్చేసారు.వారికి బహుజన యూత్ ఫోర్స్ నాయకులు శాలువాలతో ఘనంగా సత్కరించి స్వాగతం పలికారు.ముందుగా డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం మహాత్మ జ్యోతిరావు పూలే చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించి,బాణసంచా వేడుకలతో భారీ కేక్ ను కట్ చేసి అందరికీ పంచిపెట్టి సంబరాలు జరుపుకున్నారు.అనంతరం గూడూరు నియోజకవర్గంలోని మండలాలకు బహుజన యూత్ ఫోర్స్ మండల కన్వీనర్లను ప్రకటించారు.ఈ సందర్భంగా కార్యక్రమానికి విచ్చేసిన ముఖ్య అతిథులు మాట్లాడుతూ సమాజంలో సమానత్వం,విద్య, సామాజిక న్యాయం కోసం జీవితాంతం పోరాడిన మహానుభావుడు మహాత్మా జ్యోతిరావు పూలే అని అన్నారు.అణగారిన వర్గాల అభ్యున్నతి కోసం ఆయన చేసిన కృషి భారతదేశ చరిత్రలో చిరస్మరణీయంగా నిలిచింది.మహిళలకు విద్య అందించాలి అనే గొప్ప ఆలోచనతో తన సతీమణి సావిత్రిబాయి పూలేతో కలిసి భారతదేశంలో తొలి బాలికల పాఠశాలను ప్రారంభించడం ద్వారా ఆయన సమాజంలో ఒక విప్లవాత్మక మార్పుకు నాంది పలికారన్నారు.జ్యోతిరావు పూలే కేవలం విద్యావేత్త మాత్రమే కాదు,ఒక గొప్ప సామాజిక సంస్కర్త, కులవివక్ష,అంధవిశ్వాసాలు, అసమానతలపై ఆయన గళమెత్తి పోరాడారన్నారు.సత్యశోధక సమాజ్" అనే సంస్థను స్థాపించి సమానత్వం,సత్యం,మానవత్వం అనే విలువలను ప్రజల్లో పెంపొందించారు.ఆయన రచనలు,భావాలు ఇప్పటికీ సమాజానికి మార్గదర్శకంగా నిలుస్తున్నాయని అన్నారు.పేదలు,దళితులు, మహిళలు వంటి అణగారిన వర్గాల జీవితాల్లో వెలుగులు నింపేందుకు ఆయన చేసిన కృషి అమోఘమని ఆయన సేవలను కొనియాడారు.విద్య ద్వారానే సమాజంలో మార్పు సాధ్యమ నే నమ్మకంతో ప్రతి ఒక్కరికీ విద్య అందాలి అనే లక్ష్యంతో తన జీవితాన్ని అంకితం చేశారన్నారు.



మహాత్మా జ్యోతిరావు పూలే ఆలోచనలు,ఆశయాలు మనందరికీ మార్గదర్శకం అవ్వాలని యువత ఆయన బాటలో పయనించాలని, సమానత్వంతో కూడిన సమాజ నిర్మాణం కోసం ఆయన చూపిన మార్గంలో మనం నడవాలనీ అన్నారు.ఈ కార్యక్రమంలో బందిల రంగనాథ్,పంట్రంగం వసంత్,ప్రతాప్ గారు,బి.ఎస్.పి రాష్ట్ర వైస్ ప్రెసిడెంట్ జానకి ప్రసాద్,రాష్ట్ర కార్యదర్శి షోడవరం సుధాకర్,జిల్లా కార్యదర్శి దాసరి సుందరం, పార్లమెంట్ ఇంచార్జి కడియంపాటి అశోక్, నియోజకవర్గ అధ్యక్షులు పామలతీరి మురళీ యాదవ్, కోవూరు అధ్యక్షులు అడ్వకేట్ కడియంపాటి అనిల్,భాంసెఫ్ నెల్లూరు జిల్లా కన్వీనర్ రాజ్యలక్ష్మి,బీసీ మహిళా నాయకురాలు దుర్గంపాటి పద్మజ ఎస్సీ,ఎస్టీ,బీసీ మైనార్టీ ఫోరం అధ్యక్షులు జితేంద్ర,లెక్చరర్ నాగేంద్ర,బహుజన యూత్ ఫోర్స్ అధ్యక్షులు శ్రీరాం శివ ప్రసాద్, గౌరవ సలహాదారులు కర్లపూడి వెంకట రమణయ్య,కనుపూరు కృష్ణయ్య,దార్ల ఏడుకొండలు, కన్వీనర్లు కుదురు సూర్య,అశోక్ కాంబ్లె,మీజూరు మురళి, నాగేంద్ర,తీపలపూడి హరిబాబు, మస్తాన్,అవినాష్ శ్రీరాం రవి,నాగరాజు,మురళీ,పల్లం వెంకయ్య,మీడియా కో ఆర్డినేటర్ పాకం చెన్నకేశవలు,పల్లశీపర్తి మాజీ సర్పంచ్ దీన బంధు,బి.వై. ఎఫ్ కన్వీనర్లు మహేంద్ర,సతీష్, వినోద్,రాజశేఖర్,నవీన్,గౌతమ్, పాకం గౌతమ్,సనత్,దిలీప్,దేవీ చరణ్,గూడూరు నియోజకవర్గ బి. వై.ఎఫ్ నాయకులు పాల్గొన్నారు.

# మహనీయుడికి నివాళులు

**బాపట్ల స్వర్ణసాగరం ఏప్రిల్ 11**

మహాత్మ జ్యోతిబా పూలే 200వ జయంతి సందర్భంగా బాపట్ల పట్టణంలో ఘనంగా కార్యక్రమాలు నిర్వహించారు. జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్, శాసనమండలి సభ్యులు పోతుల సునీత, ఎమ్మెల్యే వేగేశన నరేంద్ర వర్మ కలిసి ఆర్టీసీ బస్టాండ్ కూడలిలోని పూలే విగ్రహానికి పుష్పమాలలు అర్పించి నివాళులు ఘటించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జ్యోతిబా పూలే సామాజిక సంస్కరణల కోసం విశేష సేవలు అందించిన మహనీయుడని కొనియాడారు. బాలల విద్య, మహిళల హక్కుల కోసం ఆయన చేసిన కృషి నేటికీ ఆదర్శమని పేర్కొన్నారు. మహిళలకు రిజర్వేషన్ అవసరమని, అప్పుడు మాత్రమే వారు ఆర్థికంగా అభివృద్ధి చెందగలరని అన్నారు.ఎంఎల్సీ పోతుల సునీత మాట్లాడుతూ పూలే అనగారిన వర్గాల ఆశాజ్యోతి అని, సమాజ చైతన్యానికి పునాది వేశారని తెలిపారు. విద్య ద్వారానే సమాజం అభివృద్ధి చెందు ఓతుందని ఆయన విశ్వ సించారని గుర్తు చేశారు. ఎమ్మెల్యే వేగేశన నరేంద్ర వర్మ మాట్లాడుతూ జ్యోతిబా పూలే యువతకు ఆదర్శప్రాయుడని, బాల్య వివాహాల నిర్మూలన, బాలికల విద్య కోసం చేసిన సేవలు చిరస్మరణీయమని అన్నారు. ఆయన సిద్ధాంతాలను భావితరాలకు అందించాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా అధికారులు, ప్రజాప్రతినిధులు, వివిధ వర్గాల నాయకులు పాల్గొన్నారు.



# సైనికుల సభకు ఆహ్వానం

**బాపట్ల స్వర్ణసాగరం ఏప్రిల్ 11**



రాష్ట్ర స్థాయి మాజీ సైనికుల సమావేశానికి బాపట్ల ఎమ్మెల్యే వేగేశన నరేంద్ర వర్మను ఆహ్వానించారు. ఏప్రిల్ 19న బాపట్లలోని శ్రీ అన్నం సతీష్ ప్రభాకర్ కాపు కల్యాణ మండపంలో నిర్వహించనున్న ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మాజీ సైనిక సంక్షేమ సంఘం తొలి ఆవిర్భావ వార్షికోత్సవ కార్యక్రమానికి సంబంధించిన ఆహ్వాన పత్రికను సంఘం రాష్ట్ర అధ్యక్షులు తాండ్ర సాంబశివరావు ఎమ్మెల్యేకు అందజేశారు.ఈ సందర్భంగా కార్యక్రమానికి హాజరై మాజీ సైనికులకు మద్దతు ఇవ్వాలని కోరారు. కార్యక్రమంలో బాపట్ల అసోసియేషన్ అధ్యక్షులు పుట్టా ఆదిశేషా రెడ్డి, ఉపాధ్యక్షులు చలికొండ వెంకట కృష్ణారావు, ఖజాంచి పి యల్లమంద, రాష్ట్ర కమిటీ గౌరవ సలహాదారులు సుంకర శేషగిరిరావు, సీనియర్ మాజీ సైనికులు తోట దుర్గారావు, డి వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా భద్రతే లక్ష్యం




**బాపట్ల స్వర్ణసాగరం ఏప్రిల్ 11**

పట్టణంలో పోలీసులు విస్తృతంగా వాహనాల తనిఖీలు నిర్వహించారు. ఎస్పీ ఉమామహేశ్వరరావు ఆదేశాల మేరకు సిఐ రాంబాబు ఆధ్వర్యంలో ఎస్సైలు విజయ్ కుమార్, మహిళా ఎస్సై నసీమ సిబ్బందితో కలిసి శనివారం మూర్తిరథం బజారులో తనిఖీలు చేపట్టారు.ఈ సందర్భంగా హెల్మెట్ లేకుండా ప్రయాణిస్తున్న వారు, డ్రైవింగ్ లైసెన్స్ లేదా వాహన పత్రాలు లేని వారిపై చర్యలు తీసుకుంటామని తెలిపారు. నిబంధనలు ఉల్లంఘించిన వారికి జరిమానాలు విధించనున్నట్లు హెచ్చరించారు.వాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని, తమ భద్రతను కాపాడుకోవాలని సూచించారు. అలాగే మైనర్లకు వాహనాలు ఇవ్వడం నిషేధమని, ఉల్లంఘించిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని పోలీసులు స్పష్టం చేశారు.

# వైయస్సార్సీపి వార్డు కమిటీల ఎంపిక సమావేశం .



**కనిగిరి స్వర్ణ సాగరం ఏప్రిల్ 11**

కనిగిరి పట్టణంలోని 20వ వార్డు నందు వార్డు కమిటీ ఎంపిక సమావేశం కనిగిరి వైఎస్ఆర్సిపి ఇన్చార్జ్ దద్దాల నారాయణ యాదవ్ ఆధ్వర్యంలో మున్సిపల్ చైర్మన్.షేక్ అబ్దుల్ గఫార్, అధ్యక్షతన వార్డు కమిటీల ఎంపికకై సమావేశం నిర్వహించారు.ఈ సమావేశంలో మాజీ మున్సిపల్ చైర్మన్ అబ్దుల్ గఫార్ మాట్లాడుతూ ఏ పార్టీకైనా కార్యకర్తలే పట్టుకొమ్మలని కావున క్షేత్రస్థాయిలో కార్యకర్తలతోనే పార్టీని బలోపేతం చేయాలని అన్నారు.ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్ దీప ముత్యాల ప్రతాప్ బొట్టు శ్రీను లెక్చర్స్ పిచ్చయ్య సాయి బాజీ మాధురి నాగలక్ష్మి రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

# శివగిరి కాలనీలో జనసేన నాయకుల పర్యటన

**స్వర్ణసాగరం ఏర్పేడు:-.**



ఏర్పేడు మండలం కందాడు పంచాయతీ పరిధిలోని శివగిరి కాలనీలో శనివారం జనసేన పార్టీ నాయకులు పర్యటించారు. క్షేత్రస్థాయిలో ప్రజలు ఎదుర్కొంటున్న ఇబ్బందులను తెలుసుకునేందుకు ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా కాలనీ వాసులు పలు సమస్యలను నాయకుల దృష్టికి తీసుకువచ్చారు. దీనిపై జనసేన నాయకులు సానుకూలంగా స్పందిస్తూ, గ్రామంలో ఉన్న సమస్యలన్నీ తమ దృష్టికి వచ్చాయని, వాటిని సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్లి అతి త్వరలోనే పరిష్కరించేలా కృషి చేస్తామని హామీ ఇచ్చారు. ప్రజా సమస్యల పరిష్కారమే జనసేన లక్ష్యమని వారు స్పష్టం చేశారు.ఈ పర్యటనలో ఏర్పేడు మండల ప్రధాన కార్యదర్శి మళ్ళిగుంట మునిశేఖర్ కందాడు పంచాయతీ ఇంచార్జి నాన్నగారి సురేంద్ర బాబు, ఏర్పేడు మండల యువజన అధ్యక్షులు దిలిప్ రాయల్ , సోషల్ మీడియా కో-ఆర్డినేటర్ వంశీ తదితరులు పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో నాయకులతో పాటు జనసైనికులు కాలనీ ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# రాజకుమారి సేవలు ఆదర్శనీయం...

## గండవరం మాజీ సర్పంచికి ఘన సన్మానం..

## పాల్గొన్న పౌరసరఫరాల శాఖ రాష్ట్ర డైరెక్టర్ పట్టాభిరామిరెడ్డి



**కోవూరు, స్వర్ణ సాగరం, ఏప్రిల్ 11:**

గండవరం తాజా మాజీ సర్పంచి బచ్చు రాజకుమారి అందించిన సేవలు ఆదర్శనీయమని పౌరసరఫరాల శాఖ రాష్ట్ర డైరెక్టర్ వేమిరెడ్డి పట్టాభిరామిరెడ్డి కొనియాడారు. శనివారం కొడవలూరు మండలం గండవరంలో తెలుగుదేశం పార్టీ, గ్రామస్థుల ఆధ్వర్యంలో ఆమెకు ఘనంగా సన్మాన కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా పౌరసరఫరాల శాఖ రాష్ట్ర డైరెక్టర్ వేమిరెడ్డి పట్టాభిరామిెండ్డి మాట్లాడుతూ.. రాజకుమారి గత ఐదేళ్ల కాలంలో ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా నిరంతరం సేవలు అందించారని ప్రశంసించారు. అవినీతికి తావులేకుండా గ్రామ అభివృద్ధికి శక్తివంచన లేకుండా కృషి చేశారని, ప్రజా సమస్యలపై తక్షణమే స్పందించే తత్వం ఆమెకు ఉందని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో ఉదయకళేశ్వరస్వామి దేవస్థానం ఛైర్మన్ ఆలం మాలకొండయ్య, నాయకులు బచ్చు సురేష్, కంచి ఈశ్వర్ రెడ్డి, పెనాక వెంకటేశ్వర్లురెడ్డి, ఎంపిటిసి పనస శ్రీనివాసరెడ్డి, మరియు గ్రామస్థులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# పరీక్ష పత్రాల తనిఖీ

**బాపట్ల స్వర్ణ సాగరం, ఏప్రిల్ 11:**



పదో తరగతి పరీక్షా పత్రాల మూల్యాంకనం పకడ్బందీగా జరగాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.వి ఆదేశించారు. శనివారం స్థానిక మున్సిపల్ ఉన్నత పాఠశాలలో ఏర్పాటు చేసిన మూల్యాంకన కేంద్రాన్ని ఆయన ఆకస్మికంగా తనిఖీ చేశారు.ఈ సందర్భంగా వివిధ గదుల్లో జరుగుతున్న మూల్యాంకన ప్రక్రియను పరిశీలించి వివరాలు అడిగి తెలుసుకున్నారు. రాష్ట్రంలోని పలు జిల్లాల నుంచి వచ్చిన ప్రశ్నాపత్రాల మూల్యాంకనం సక్రమంగా కొనసాగుతోందని పేర్కొన్నారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా జాగ్రత్తలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. మూల్యాంకనంలో పాల్గొంటున్న ఉపాధ్యాయులకు అవసరమైన సౌకర్యాలు కల్పించాలని, ప్రణాళికాబద్ధంగా పనులు నిర్వహించాలని కలెక్టర్ తెలిపారు. రెగ్యులర్ విద్యార్థుల కోసం 750 మంది ఉపాధ్యాయులు విధులు నిర్వర్తిస్తున్నారని, మొత్తం 1,77,819 ప్రశ్నాపత్రాలు మూల్యాంకనానికి వచ్చినట్లు చెప్పారు.ఈ ప్రక్రియ ఈ నెల 6న ప్రారంభమై 15వ తేదీ వరకు కొనసాగుతుందని పేర్కొన్నారు. అలాగే ఓపెన్ స్కూల్ పరీక్షల మూల్యాంకనం కూడా ప్రారంభమైందని, అందులో 60 మంది ఉపాధ్యాయులు పాల్గొంటున్నారని తెలిపారు. రోజూ ఉదయం 9 నుంచి సాయంత్రం 5 గంటల వరకు మూల్యాంకనం జరుగుతుందని వివరించారు.ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖ అధికారి శ్రీనివాస్ సింగ్, ఇతర అధికారులు పాల్గొన్నారు.